ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

సోమవారం
27-5-2024
పేజీలు 4


విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం


విజయనగరం
శ్రీకాకుళం



# తీవ్రరూపం దాల్చుతోన్న 'రెమాల్' తుపాను

## కుండపోత వాన!




**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను.. తీవ్ర తుఫానుగా మారనుంది. ఈ తుఫాను బంగ్లాదేశ్ కేపుపారా కూ దక్షిణంగా 330 కిలోమీటర్ల దూరంలో.. వెస్ట్ బెంగాల్ సాగర్ ఐలాండ్కు 330 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఉత్తర దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడుతుంది. ఈరోజు అర్ధరాత్రి బంగ్లాదేశ్ కేపుపారా %-% వెస్ట్ బెంగాల్ సాగర్ ఐలాండ్ మధ్య రెమాల్ తుఫాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. అత్యధికంగా 135 కిలోమీటర్ల వేగంతో గాలుల వీసే అవాకశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, త్రిపుర, మిజోరం, మణిపుర్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, అండమాన్, నికోబార్ దీవుల ప్రభుత్వాలను భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో మే 27వ తేదీ వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచనలు జారీ చేసింది. దీని ప్రభావం ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో మంగళవారం వరకు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే మిగతా 2లో

## అగమోక్తంగా
# అప్పన్నకి స్వర్ణ పుష్పార్చన




**సింహాచలం, మే 26, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి స్వర్ణ పుష్పార్చన ఆర్జిత సేవ ఆదివారం ఆగమోక్తంగా జరిగింది. బంగారు సంపెంగ పుష్పాలతో అర్చకులు స్వామివారిని అర్చించారు. మూల విరాట్ సన్నిధిలో ముందుగా సంప్రదాయ పూజాదికాలు పూర్తిచేసి ఉత్సవ మూర్తులు గోవిందరాజు స్వామి వారిని ఉభయదేరుల సమేతంగా కళ్యాణ మండపానికి తోడ్కొని వచ్చారు. బంగారు సంపెంగ పుష్పాలను భక్తులతో తాకించి అష్టోత్తర శతనామార్చన చేస్తూ పుష్పాలను అర్చకులు స్వామివారి పాదాల చెంత ఉంచారు. మంగళ హారతులిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు. అనంతరం స్వామివారి ఆర్జిత నిత్యకళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు ఆర్జిత సేవలను పర్యవేక్షించారు.

# కొండెక్కిన చికెన్ ధరలు




**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** మాంసాహార ప్రియులకు చేదువార్త ఇది. గత కొన్ని రోజులుగా చికెన్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఎండలతో పాటు చికెన్ రేట్లు కూడా మండిపోతూ.. సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. కిలో చికెన్ ధర 'ట్రిపుల్' సెంచరీకి చేరుకుంది. గుడ్డు ధర అంతకంతకూ ఎగబాకుతోంది. మొన్నటి వరకూ ఎండల మంట ఇప్పుడు చికెన్, ఎగ్ ధరలపై పడింది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గి, వాతావరణం కొంత చల్లబడినా కూడా చికెన్ ధరలు పెరుగుతూపోతున్నాయి. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో కిలో చికెన్ ధర రూ.300 పలుకుతోంది. పెరిగిన ధరలతో మాంసాహార ప్రియులు అయ్య బాబోయ్ అంటున్నారు. మండుటెండలకు బ్రాయిలర్ కోళ్లు చనిపోవడం, తగినంత దాణా తీసుకోకపోవడం వంటి కారణాలతో కోళ్ల బరువు పెరగలేదు. ఇది చికెన్ ధర పెరగడానికి కారణాలుగా ఫౌల్ట్రీ రైతులు పేర్కొంటున్నారు. ఫలితంగా కిలో ధర రిటైల్ మార్కెట్లో రూ.300 పలికింది. అదే స్కిన్లెస్ అయితే కిలో రూ.320 వరకూ విక్రయిస్తున్నారు. చికెన్ ధరలు పెరిగి రాజమండ్రి మార్కెట్ వెలవెలబోతుంది. వేసవిలో నీటి కొరత, తీవ్రమైన వేడి మిగతా 2లో

# నాడు భూ కబ్జాల కోసం చర్యలు శూన్యం



**పలాస/మందస, మే 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు గత దశబ్ద కాలం నుంచి భూముల ధరలు అమాంతం పెరిగిపోవడం వలన ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనే ఎక్కువ అయిపోయారు స్థానికంగా ఉన్న సంబంధిత శాఖల అధికారుల వారి స్పందన నిరాశాజనకంగా ఉంది. నీరు నిల్వ ఉండే చెరువులు, నీరు ప్రహవించే కాల్వలు ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమణలకు గురి కాకూడదని, ఎవరైనా ఆక్రమణలు జరిపి ఉంటే వెంటనే ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములు స్వాధీన పరుచుకోవాలని గతంలో గౌరవ సుప్రీంకోర్టు, గౌరవ హైకోర్టు ఆదేశాలు 20.10.2022వ తేదీన ఇవ్వడం జరిగింది. ఆదేశాలను అనుసరించి నాడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మొత్తం జిల్లా కలెక్టర్ లందరికీ ఆక్రమణలు జరిగిన కాల్వలు, చెరువులు స్వాధీనపరుచుకోమని 4.7.2023 తేదీన అధికారులకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇది ఇలా ఉండగా 26.12.2023వ తారీఖున ఈ భూ కబ్జాల గురించి గత కొన్ని సంవత్సరాల వార్తాపత్రికల క్లిప్పింగ్స్ జతచేస్తూ స్థానిక ఆర్డీవో కి కంప్లైంట్ చేయడం లిఆయన తీసుకోబోయే చర్యల కోసం ఎదురు చూస్తున్నా స్థానికులు 20.1.2024 తేదీ నాడు భూ కబ్జాల కోసం, ముఖ్యంగా చెరువులు కాలువలు ఎంత మేరకు ఆక్రమణలకు గురైనాయి?లిఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు చెరువులు మరియు కాలువలు ఏ మేరకు రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీన పరుచుకున్నారు అనేటువంటి సమాచారాన్ని ఇమ్మని సమాచార చట్టం కింద అప్లై చేశారు ఈ సమాచారాన్ని పూర్తిగా విస్మరించి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండలు చెరువులు విస్తీర్ణత ఎంత ఉంది అనేది సెలవిచ్చారు ఏ మేరకు కబ్జాలు జరిగాయి?తిరిగి ఏ మేరకు స్వాధీనపరుచుకున్నారు? గత సంవత్సరం రోజుల తరువాత అర్థమయింది ఏమంటే ఈ వినతి పత్రాలు,సమాచార చట్టాలు ఈ కబ్జాదారులకు ఏమీ చేయవని వారి ధీమా భారతదేశంలోని సామాన్య పౌరులకు భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కులను ఈ కబ్జాకోర్ల కోసం ఉపయోగిస్తే వీరిలో చాలామంది కబ్జాకోర్లు, అవినీతి అధికారులు, సహకరిస్తున్న రాజకీయ నాయకులు జైలుకెళ్లి చిప్పకూడు తినే పరిస్థితిలు దాపురిస్తాయని వీరు తెలుసుకోవాలి. -ప్రజలు నాకెందుకులే లేదా మనకెందుకులే అనే చిన్న ఉదాశీనతే వీరికి బలం మాకేం చేస్తారు, మాకు సిగ్గు లజ్జ లేదు, అధికారపక్షం, అవినీతి మిగతా 2లో

## అనుమానాస్పద వ్యక్తులపై
# ప్రత్యేక నిఘాకు 'కార్డన్ అండ్ సెర్చ్'

### విజయనగరం 2వ పట్టణ సిఐ కోరాడ రామారావు



**విజయనగరం క్రైమ్, మే 26, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఆదేశాలతో మే 26న తెల్లవారి జామున విజయనగరం 2వ పట్టణ పీఎస్ పరిధిలోని వై.ఎస్.ఆర్.నగర్ లో డిఎస్పీ శ్రీ ఆర్.గోవిందరావు పర్యవేక్షణలో 2వ పట్టణ సిఐ శ్రీ కోరాడ రామారావు ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీ ఐ.దుర్గా ప్రసాద్, శ్రీ రాజేష్ మరియు సిబ్బంది ఆకస్మికంగా "కార్డన్ అండ్ సెర్చ్" నిర్వహించి, అనుమా నస్పద వ్యక్తుల కదలికలు గురించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కాలనిలో ప్రతీ ఇంటి పరిసరాల్లోని, వీధుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల్ని ప్రశ్నించి, వారు ఎవరింటికి, ఏ పని మీద వచ్చింది అన్న విషయాలపై ఆరా తీశారు. అదే విధంగా వాహన రికార్డులు సక్రమంగా లేని 31 మోటారు సైకిళ్లను పోలీసు స్టేషనుకు తరలించారు. వాహన పత్రాలు చూపిన వాహనాల రికార్డులు పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని సిఐ శ్రీ కె.రామారావు తెలిపారు.

అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని 2వ పట్టణ సిఐ రామారావు తెలిపారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీ దుర్గా ప్రసాద్, శ్రీ రాజేష్, ఎఎస్సై శ్రీ పైడితల్లి మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు
# బిల్లులు చెల్లించేదెప్పుడు!



**వంగర, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలోకొత్తగా నిర్మాణం చేపట్టిన ఇల్లుకు బిల్లులు చెల్లించటం లేదనికాలనీ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు సకాలంలో ఇళ్లకు చెల్లించటం లేదని కాలనీ లబ్దిదారులుహౌసింగ్ అధికారులు పైతీవ్రఆరోపణలు గుప్పిస్తున్నారు.ఇల్లు నిర్మించివారికి నెలలుగడుస్తున్నప్పటకీ,బిల్లులు చెల్లించక, నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అధికారులపై ధ్వ జమెత్తారు. సంభదిత సచివాలయ,ఇంజినీరింగ్ అస్సిటెంట్లు, హౌసింగ్అధికారులుఇష్టానుసారం గా వ్యవహరిస్తూ పేదలకు తీరని అన్యాయం చేస్తూ ఇబ్బందులుపెడుతున్నారని ఇల్లు నిర్మించిన కాలనీ లబ్దిదారులు సంబంధిత అధికారుల పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ కు, హౌసింగ్ ప్రాజెక్టు అధికారికి

# నూకాంబిక సన్నిధిలో భక్తుల సందడి



**అనకాపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలివేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువైంది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి ముడుపులు, మొక్కుబడులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అవసరమైన తాగునీరు, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసారు. మహిళలు మిగతా 2లో

# స్ట్రాంగ్ రూమ్‌లను, కౌంటింగ్ కేంద్రాలు పరిశీలన

## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలంటూ కలెక్టర్ మల్లికార్జున ఆదేశం






**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్లను, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదివారం ఉదయం పరిశీలించారు. పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి పార్లమెంటు, అంసెబ్లీ ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. భద్రతాప రమైన చర్యలను పరిశీలించా రు. సీసీ కెమెరాల పనితీరు, మానిట రింగ్ రూమ్ ద్వారా పర్యవేక్షణ గురించి అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో జూన్ 04వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి జరుగు తున్న ఏర్పాట్లను పరిశీ లించా రు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని రకాల భద్రతా ప్రమాణా లను పాటిస్తూ కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలని అధి కారులను ఆదేశిం చారు. ప్రక్రియ నిర్వహా ణలో ఎలాంటి అసౌ కర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తూ పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారితో పాటు ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా వి యమ్ ఆర్ డి ఏ భవన పనులను పరిశీలించిన అనంతరం అక్కడి అధికారులను పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు.





# నూకాంబిక సన్నిధిలో భక్తుల సందడి

(మొదటి పేజీ తరువాయి)

కోసం మొబైల్ మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. అమ్మ వారి ఆలయ ప్రాంగణంలో పలువురు భక్తులు వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్ లో భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికెన్ ధరలు

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా పౌల్ట్రీ ఫాంలో ఉన్న కోళ్లు మృత్యువాత పడుతున్నాయని.. దీంతో కోళ్ల పెంపకం చాలా కష్టమైపోయిందని పార్టీ రైతులు చెప్తున్నారు. దీంతో కోళ్ల సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. అదనంగా పెరిగిన రవాణా ఖర్చులు కూడా ధరల పెరుగుదలకు కారణం అవుతున్నాయని చెప్పారు.

# తీవ్రరూపం దాల్చుతోన్న 'రెమాల్' తుపాను

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ మీదుగ ఆవర్తనం.. కేరళ పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీంతో పశ్చిమ దిశ నుంచి ఏపీ వైపు గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలో పలుచోట్ల చెదురు మొదురు వర్షాలు.. ఒకటి రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో తుఫాను నేపథ్యంలో పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

## నాగదేవతకు మహిళలు
# సామూహిక దీపారాధన



**తెర్లాం, మే 26, మేజర్‌న్యూస్:** స్థానిక పెద్ద వీధిలో వెలసివున్న నాగదేవత కు మహిళలు ఆదివారం రాత్రి సామూహిక దీపారాధన చేశారు. సనాతన హిందూ ధర్మాన్ని పాటిస్తూ వైభవంగా పూజలు నిర్వహించి కర్పూర నీరాజనం పలికారు. .సమరసతా సేవా ఫౌండేషన్ ధర్మ పరిరక్షణ సమన్వయ విభాగం వారు నిర్వించగ ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ధూపం వాసు వారు అనేక రకాల గా పలు సూచనలు సలహాలు అందించారు. అన్నికులాల మతాల వారు కార్య క్రమంలో భాగస్వాములై అంగ రంగ వైభవంగా పూజలు నిర్వహించారు. నాగ దేవత మహిమల గురించి ధూపం వాసు తమ ప్రవ వచనాలతో భక్తులను ఆనంద పర్చారు. కార్య క్రమంలో వారితో పాటు పలు గ్రామాల మహిళలు అధిక సంఖ్యలలో పాల్గొనీ విజయ వంతం చేశారు.

## సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్న
# వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు



**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఈరోజు సింహాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా జనసేన పార్టీ విశాఖపట్నం జనసేన అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సతీసమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి ప్రత్యేక పూజ లో పాల్గొనీ , మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదంలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దలు వేణు, సునీల్, జగన్ పాల్గొన్నారు.

## హింసాత్మక ఘటన
# పాల్పడితే చర్యలు తప్పవు



**పాతపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం బోరుభద్ర గ్రామంలో పాతపట్నం సర్కిల్ పరిధిలోని పాతపట్నం ఎస్ ఐ మహమ్మద్ యాసిన్, మెలియాపుట్టి ఎస్ ఐ టి రాజేష్ ,పోలీస్ సిబ్బందితో కలసి కార్డెన్ సెర్చ్, నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కల్పించవద్దని గ్రామాల్లో ఐక్యమత్యంతో ప్రజలంతా కలిసి ఉండాలని తెలియజేశారు, సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చే సమయంలో అల్లరి మూకలు హింసాత్మక ఘటనలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేదెప్పుడు!

(మొదటి పేజీ తరువాయి)

గ్రీవి యన్స్ లో ఫిర్యాదు చేసినెలలు గడుస్తున్నప్పటకీ పట్టించుకోవటం లేదని పలుగ్రామాల కాలనీ లబ్ధిదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ కు జిల్లా కలెక్టర్ అదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్నప్పటకీ స్పందించిన దాఖాల ల్లేవని కాలనీ బెని ఫిషరీస్ అధికారులుపై మండిపడుతున్నారు. ముందు నిర్మించిన ఇళ్లకు బిల్లు చెల్లించకుండా,ఇక్కడ సంభందిత ఇంజినీరింగ్ అస్సి టెంట్లు,హౌసింగ్ అధికారులు కుమ్మక్కై కావాలనీ కాలయపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులువల్ల ఇల్లు నిర్మించుకున్న కాలనీ లబ్దిదారులు ముందుకు సాగ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఒకే పర్యాయం నిర్మించిన ఇళ్లలో పక్కపక్క నున్నటు కొన్ని ఇళ్లకు బిల్లులు పెట్టి, మరికొన్నిళ్ళకు బిల్లులు చెల్లించకపోవటానికి గల కారణాలను తెలియ చేయాలని అధికారులుపై మండిపడుతున్నారు. ముందు నిర్మించిన ఇళ్లకు బిల్లు చెల్లించకుండా, ఇక్కడ సంభందిత ఇంజినీరింగ్ అస్సి టెంట్లు,హౌసింగ్ అధికారులు కుమ్మక్కై కావాలనీ కాలయపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు వల్ల ఇల్లు నిర్మించుకున్న కాలనీ లబ్ధిదారులు ముందుకు సాగ లేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకే పర్యాయం నిర్మించిన ఇళ్లలో పక్కపక్క నున్నటు కొన్ని ఇళ్లకు బిల్లులు పెట్టి, మరికొన్నిళ్ళకు బిల్లులు చెల్లించ కపోవటానికి గల కారణాలను తెలియ జేయాల ని బిల్లు కాని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇలా చేయటంలో గల అంతర్య మెంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒక ఇళ్లకు బిల్లు చెల్లించి,పక్కనే ఉన్నటువంటినూతనంగా నిర్మించిన తన ఇల్లు కు సంబందిత, ఇంజినీరింగ్ అస్సి టెంట్లు,హౌస్సింగ్ ఏఈలు పట్టించు కోవటంలేదని మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామానికి చెందిన మరడాన సావిత్రి ఆరోపణలుగప్పిస్తున్నారు. అంతే కుండా వారికి నచ్చిన ఇళ్లకు బిల్లులు పెట్టిమాలాంటి పేద వారి కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు బిల్లులు చెల్లించక పోవటంలో గలఆంతర్యమేంటో తెలియ జేయాలనీ మెట్ట మగ్గూరు,గ్రామ కాలనీ లబ్దిదారులు తోసహామండలంలో పలు గ్రామాల వారు డిమాండ్ చేస్తున్నారు.మండలంలో19గ్రామసచివాలయాలకు సం బంధించి 37 గ్రామాల్లో 1846 కాలనీ ఇల్లుమం జూరయ్యాయి. ఇందులో ఇంతవరకూ ఇల్లు నిర్మాణాలు చేయని ఇల్లు 509 గా సంభందిత అధికారులు చూపిస్తున్నారు. అయితేఇందులో కొన్నిఇల్లనిర్మాణాలు ప్రారంభమైనప్పటిఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి, హౌసింగ్ అధికారులు వంత పలుకుతుం డటంతో,అటువంటి ఇల్లును, ప్రారంభంచటం లేదని అధికారులుచూపిస్తున్నారని కాలనీ లబ్దిదారులు అధికారులు పైమండిపడుతున్నారు. అదేవి దంగా పునాదులు స్థాయిలో 199 ఇల్లు, పునాదులు వేసిన ఇల్లు220 గా చూపించగా,అర్ ఎల్ స్థాయిలో 127 కాలనీ ఇల్లు, స్లాబ్ వేసిన ఇల్లు 209 ఇల్లుగా, మండలం మొత్తం ఇంతవరకూ పూర్తియిన ఇల్లు 153 గా సంభందిత అధికారుల సమాచారం మేరకు తెలిసింది. బిల్లులు చెల్లించని విషయం సంభందిత అధికారులు దృష్టికితీసు కెళ్ళగా బిల్లులు చెల్లించటానికి చర్యలుతీసుకోనున్నట్లు తెలిపారు.

# నాడు భూ కబ్జాల కోసం చర్యలు శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల అండదండలు ఉన్నాయి అని అనుకుంటే చాలా పొరపాటు పడినట్టే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ఈ కబ్జాలకు పాల్పడే వారితో కుమ్మక్కవ్వకూడదు, వారికి రక్షణ కల్పించకూడదు, వారికి ఆశ్రయం కల్పించకూడదు, వారికి వత్తాసు పలకకూడదు అని ప్రజలు కోరుకుంటున్నారు. ఇంతవరకు ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం కావాలి అని గట్టిగా కోరుకుంటున్నారు. ప్రజా ప్రతినిధి అనేవారు ఐదేళ్ల కు ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పించాలి. ప్రభుత్వ ఆస్తులకు ట్రస్టీగా ఉండాలి దీనిలో విఫలమైన ఎడల భారత రాజ్యాంగం మాకు కల్పించిన హక్కులు మేము వినియోగించుకోవలసి ఉంటుంది నీరు నిల్వ ఉండే చెరువులు, నీరు ప్రహవించే కాలువలు అనేవి ల్యాండ్స్ అనగా వీటిని ఆక్రమణలు చేసి కట్టడాలు జరిపిన యెడల వెంటనే కూల్చి వేయాలి అనే ఆదేశాలు గౌరవ సుప్రీంకోర్టు, గౌరవ హైకోర్టు వారు గతంలో ఇచ్చి ఉన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక సంబంధిత అధికారులు

ఈ భూ ఆక్రమణలు నిర్మూలించకపోతే ఇక గౌరవ న్యాయస్థానాలే మావంటివారికి శరణ్యం నిజానికి పలాస నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా జరుగుతున్న భూ ఆక్రమణలకు సిట్ లాంటి ప్రత్యేక దర్యాప్తు సంస్థ అవసరం.. అత్యవసరం.

# వాకర్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన!



**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఎన్ఆర్ఐ హాస్పిటల్స్ సౌజన్యంతో మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆదివారంనాడు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డా.పితాని రమాదేవి,వై.శ్రీవాణి లు మాట్లాడుతూ కరోనా తదనంతరం వాతావరణ కాలుష్యం, కలుషిత ఆహారం, ఆరోగ్య సమస్యలతో చిన్నారులలో 15 నుండి 20శాతం వరకు కంటి సమస్యలు పెరిగాయని, 2050 నాటికి ప్రపంచ జనాభాలో 90 శాతం మేర కంటి సమస్యలు తీవ్రతరం అవుతాయని వైద్య పరిశోధనలు హెచ్చరిస్తున్నాయన్నారు. రక్తపోటు, మధుమేహ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే అవి నేరుగా నేత్రాలు , కిడ్నీలపై ప్రభావం చూపిస్తాయన్నారు. వంశపారంపర్యంగా వచ్చే గ్లకోమా (నీటి కాసుల వ్యాధి) ద్వారా కంటి చూపు పూర్తిగా పోతుందని, సకాలంలో గుర్తించి వైద్య సహాయం పొందగల్గితే ఆ ప్రభావం నుండి కొంతమేర మాత్రమే కంటి చూపుని కాపాడుకోగలమన్నారు. కంటి ఆరోగ్యం కోసం విటమిన్ %ూ, జ, జు% సంబంధిత ఆహారం తీసుకోవాలని,టీవీ, మొబైల్,కంప్యూటర్ వంటివి ఎక్కువ సేపు చూడటం వలన కంటి సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని, వీటిని మితంగా వాడాలన్నారు.కంటి వ్యాయామాలతో కంటి కండరాలు బలంగా మారి, రక్త ప్రసరణ మెరుగు పడుతుందని డా.రమాదేవి, డా .పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్ డా.అరవింద్ మాట్లాడుతూ నిత్య జీవనంలో వ్యాయామంతో పాటుగా ఆరోగ్యకర మైన ఆహారం అలవాట్లను అలవర్చుకోవాలని, కనీసం 8 గ్లాసులు నీరు త్రాగాలని, ఏడెనిమిది గంటల నిద్ర అవసరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 194 మంది పాల్గొని మధుమేహం, రక్తపోటు పరీక్షలను చేయించు కోగా, వీరిలో 136 మంది గుండెకు సంబంధిత ఈసీజీ, 98 మంది కంటి పరీక్షలను చేయించుకొని వైద్య సలహాలను పొందారు. ఈ శిబిరంలో పూర్వాధ్యక్షులు నిమ్మగడ్డ బుచ్చయ్య, సీహెచ్.కృష్ణమూర్తి. కె.ద్వారకానాథ్, పూర్వద్యక్షులు సత్తి సునీల్ రెడ్డి, అధ్యక్షులు పల్లా చంద్రమౌళి, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సి హెచ్.శ్రీనివాసరాజు వైద్యులను,వైద్య సహాయక బృందం శివ ప్రసాద్,నగేష్,నిర్మల, అనిత,మణి,శివాని, రోహిణి లను దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కాగా వైద్య శిబిరం ఏర్పాట్లను సంయుక్త కార్యదర్శి చొల్లంగి ప్రసాదరావు, జాలీ వాకర్ వీఎన్.ప్రకాశరావు కార్యవర్గ సభ్యులు రోణంకి నాగేశ్వరరావు, టి.వి.రమణ పర్యవేక్షించగా ఏ.వి.సుబ్బారావు,బోర్డు సభ్యులు వడ్డాది అప్పారావు వైద్య సిబ్బందికి పుస్తకాలు పంపిణి చేసారు.



## - టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై బస్సు యాత్ర విజయవంతం
## - యాత్ర ముగిసిన సందర్భంగా పలువురు నాయకులను కలిసిన టిఎన్టియుసి రాష్ట్ర నాయకత్వం



**పూసపాటిరేగ, మే 26, మేజర్‌న్యూస్:** జగన్ ప్రభుత్వ హయాంలో అసంఘటన కార్మికులు ఉపాధి, భద్రత కరువవడంతో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం జనవరి 6 నుంచి చంద్రన్న చైతన్య కార్మిక బస్సుయాత్ర ప్రారంభించి రాష్ట్రంలో ఉన్న అన్ని కార్మికుల వాడలలో కార్మికులకు చైతన్య కల్పించి కుప్పంలో బస్సు యాత్ర ముగిసిన సందర్భంగా టి ఎన్ టి యు సి నాయకులు యాత్ర విజయవంతం కావడంతో రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, విక్రమ్ జగన్నాథం, ఇతర రాష్ట్ర నాయకులు కలిసి భాజపా నాయకులు కొణతాల రామకృష్ణ తో పాటు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజులను కలిసి బస్సు యాత్రలో కార్మికుల కోసం చేపట్టిన అంశాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కరించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటూ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా గా ఉంచే విధంగా చంద్రబాబు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వివరించినట్లు తెలిపారు.

అలాగే వ్యవసాయ అనుబంధ పరిశ్రమల కార్మికుల కోసం, అదేవిధంగా అసంఘటిత కార్మికులు భవన నిర్మాణ పనులు లేక వారు పడుతున్న ఇబ్బందులపై అవగాహన కల్పించడంతోపాటు చంద్రబాబు అధికారంలోకి వస్తే వారికి కల్పించే ఉపాధి అవకాశాలపై వివరించారు. అదేవిధంగా చంద్రన్న బీమా, అన్నా క్యాంటీన్ల పునర్ధరణకు చంద్రబాబు అధికారంలోకి వచ్చేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కార్మికులకు వివరించడం జరిగిందన్నారు.హమాలీలు, కొబ్బరి పీచు పరిశ్రమ కార్మికులు, బీడీ కార్మికుల సమస్యలను కూడా స్వయంగా తెలుసుకొని చంద్రబాబు అధికారంలోకి వచ్చేక న్యాయం జరుగుతుందన్న భరోసాను కల్పించినట్లు ఈ సందర్భంగా నేతలకు వివరించారు. ఈ బస్సు యాత్రను 102 నియోజకవర్గాల పరిధిలో ఉన్న పారిశ్రామిక వాడల్లో, పరిశ్రమల గేటు ముందు కార్మికులతో కలిసి చైతన్య కల్పించినట్లు ఈ సందర్భంగా నేతలకు వివరించారు. తాము చేపట్టిన బస్సు యాత్ర విజయవంతం కావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా రాస్తా నాయకులు గుడ్డుముక్కుల రఘురామరాజు తో పాటు విక్రమ్ జగన్నాథం సంతోషం వ్యక్తం చేశారు.

# అదరగొట్టిన ఆరంగేట్రం

## నాట్య మయూరాలను అభినందించిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** భరతనాట్య అరంగేట్రం అదిరింది. తొలి ప్రదర్శనలోనే కళాకారులు అబ్బురపరిచారు. కాళ్ళ గజ్జెలు ఘల్ ఘల్ మన్నాయి. నగరంలోని గురజాడ కళాక్షేత్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన భరతనాట్యం అరంగేట్రం కార్యక్రమం అన్నివర్గాలను అలరించింది. చెన్నైలోని రుక్మిణిదేవి కళాశాలకు చెందిన గురు సంతోషి విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరై నాట్య మయూరాలను అభినందించారు. భవిష్యత్తులో వారంతా అద్భుత ప్రదర్శనలివ్వాలని ఆకాంక్షించారు. విశాఖ ఆర్ట్, డ్యాన్స్ అకాడమీ అసోసియేషన్ ఫౌండర్, ప్రధాన కార్యదర్శి కె. వెంకట రమణారావు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ రామమూర్తి తదితరులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ఆద్యంతం వైభవంగా సాగింది.

# దంత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**బొబ్బిలి, మే 26, మేజర్‌న్యూస్:** మండలం లోని గొంగాడవలస గ్రామంలో ఆదివారం దీంతో వైద శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ మేరకు విశాఖపట్నం, అనిల్ నీరు కొండ దంత వైద్య కళాశాల వారిచే ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో సుమారుగా 300మంది అవుట్ పేషెంట్స్ వచ్చారు. ఇందులో 200మందికి ఈ శిబిరంలో వైద్యులు శ్రీనివాసరావు, సాయి కృష్ణ, ప్రహర్ష, సుమజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పళ్ళు క్లీనింగ్, పుచ్చి పళ్ళు కి సిమెంట్ పెట్టడం, కదిలే పళ్ల తీయడం చేసారు. మిగతా 100మందికి తదుపరి చికిత్స కొరకు విశాఖపట్నం లో వున్న వాళ్ళ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి సభ్యులు శంకరరావు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గజవాహనంపై బ్రహ్మాండ నాయకుడు



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతముగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం శ్రీనివాసు డు గజ వాహనంపై ఊరేగారు. పురాతన శ్రీ వెంకటేశ్వర ఆలయ ధర్మకర్త లు, ప్రధాన అర్చకులు వేద పండితు లు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారి వెంట నడిచారు స్థానిక వెంకటేశ్వర ఆలయము నుండి పెద్ద పేట వీధి, ప్రధాన రహదా రి వెంబడి కళాశాల రహదారి గుండా ఆలయా నికి చేరుకున్న స్వామివారి ఊరేగిం పు. పొడవునా భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న
# చోడవరం కూటమి అభ్యర్థి రాజు స్వామి

**చోడవరం, మే 26, మేజర్‌న్యూస్:** సింహాచలంలోని నరసింహస్వామి వారిని చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు స్వామి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కప్ప స్తంభాన్ని ఆలింగడం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. కూటమి విజయం సాధించాలని, సింహాద్రి అప్పన్న ఆశీస్సులను పొందారు.

## కోర్ టెక్నాలజీస్‌లో ప్రశాంతంగా
# జేఈఈ అడ్వాన్స్ పరీక్ష



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గొట్టిపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద ఉన్న కోర్ టెక్నాలజీస్ ఆన్లైన్ ఎగ్జామ్స్ సెంటర్ నందు జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్ష కొరకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరీక్షా కేంద్రానికి ఉదయాన్నే చేరుకున్నారు. 320 మంది పరీక్ష రాసేందుకు హాజరు కావలసి ఉండగా ఒక విద్యార్థి సరైన సమయానికి హాజరు కాకపోవడంతో పరీక్షా రాయలేకపోయారు. రెండు పూటలా నిర్వహించే ఈ పరీక్షకు ఉదయం 319 మంది, మధ్యాహ్నం 318 మంది హాజరయ్యారు. జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ప్రశాంతంగా పూర్తయిందని నిర్వాహకులు తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులతో వచ్చిన తల్లిదండ్రులు పరీక్షా కేంద్రం ఆవరణలో వేచి ఉన్నారు. వారి సౌకర్యార్థం భవన యజమాని గొద్దు చిట్టిబాబు టెంటు వేయించి, కుర్చీలు త్రాగునీరు, ఏర్పాటు చేశారు.

## ఘనంగా సుదర్శనహెూమంలు

**- ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్‌విఎల్‌ఎన్ శర్మ యాజి పర్యవేక్షణలో కార్యక్రమం**

**- పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు**



**గరుగుబిల్లి, మే 26, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టా పకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమము కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ లు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## ప్రిన్స్ ఆఫ్ ఏపీగా నిలిచిన యశ్వంత్ ప్రేమ్



**అక్కయ్యపాలెం, మే 26, మేజర్‌న్యూస్:** కేరళలోని తిరువనంతపురంలో నిర్వహించిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్-2024 పోటీలో యశ్వంత్ ప్రేమ్ 17 ఏళ్ల యువకుడు ప్రిన్స్ ఆఫ్ ఏపీగా నిలిచాడు. ఈ నెల 16న జాతీయ స్థాయిలో జరిగిన ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించు కున్నారు. 40 మంది పాల్గొన్న ఈ పోటీల్లో ఏపీ తరపున హాజరై అద్భుత ప్రదర్శనలిచ్చాడు. మరో విచిత్రం ఏంటంటే యశ్వంత్ మిస్టర్ టీన్ ఇండియా - 2024 గాను ప్రతిభ కనబరిచాడు. ఫస్ట్ రన్న రప్, సెకండ్ పొజిషన్ గా ఆయన చేసిన డ్యాన్స్ లు అదరగొట్టాయి. అనంతరం యశ్వంత్ మాట్లాడుతూ తాను ఈ స్థాయికి వచ్చేందుకు తన తల్లిదండ్రులు భారతి, శోభన్ బాబు విశాఖ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎంతో కష్టపడ్డారన్నాడు. స్టేట్ డైరెక్టర్ నందిని గొల్లారి కి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశాడు. మోడలింగ్ లో మూడేళ్లుగా యశ్వంత్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడని నిర్వాహకులు తెలిపారు. తిరువ నంతపురంలో జరిగిన ఈ పోటీల్ని ఫ్యాషన్ రన్నవే ఇంటర్నేషనల్ తరపున అరుణ్ రత్న నిర్వహించారు.

## ఏపీలో పోస్టల్ బ్యాలెట్‌లు చెల్లుబాటులో ప్రతిపక్షాలకు భారీ ఊరట

**పలాస/మందస, మే 26, మేజర్‌న్యూస్:** బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సంతకం ఉన్నా.. సీల్ లేదని పోస్టల్ బ్యాలెట్ ఇన్ వాలిడ్ చేయకూడదని ఆదేశాలు రిటర్నింగ్ అధికారి సంతకానికి బ్యాలెట్ చెల్లుబాటుకు సంబంధం లేదని స్పష్టం చేసిన సీఈఓ పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ పై కూడా గెజిటెడ్ అధికారి సంతకం ఉన్నా సీల్ లేదని బ్యాలెట్ చెల్లదని చెప్పకూడదని ఆదేశాలు ఓటర్ తమ బ్యాలెట్ పేపర్ లో సక్రమంగా వేశారా? లేదా? అని మాత్రమే చూడాలని ఆదేశం ఏపీలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు సీఈవో ఆదేశాలు రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సూపర్ వైజర్లకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు అవసరమైతే శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశాలు పోస్టల్ బ్యాలెట్ వెనుక రిటర్నింగ్ అధికారి సీల్ ఆయన బాధ్యత అని స్పష్టం చేసిన ఈసీ ఫెసిలిటేషన్ సెంటర్ గెజిటెడ్ అధికారి సంతకం, సీల్ వేయడం కూడా అక్కడి అధికారులు బాధ్యత అని గుర్తు చేసిన ఈసీ.

## పలాసలో భారీగా వాహనాలు సీజ్



**పలాస/మందస, మే 26, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గంలో మండల కేంద్రంలో పోలీసులు కార్డెన్ సర్చ్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక దాడులు నిర్వహించి ఎటువంటి రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని పలాస పోలీస్ స్టేషన్ కు తరలించారు ఇన్స్పెక్టర్ పారి నాయుడు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ వాహనాలకు సంబంధించిన రికార్డులను చూపించి వాహన యజమానులు తమ వాహనాలను తీసుకువెళ్లవచ్చని ఎస్ఐ పారి నాయుడు తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో పాటు అధిక సంఖ్యలో పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. రికార్డులు లేని వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ పారి నాయుడు తెలిపారు.

## జూలై 14 నుంచి ఆనంద సాయి నిలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**- గురు పౌర్ణమి పర్వదినాన 5 కోట్ల విలువ చేసే సాయి నామ పుస్తకాల నిక్షిప్తం**

**- ఈ మహెూన్నత కార్యక్రమానికి 25 వేల మంది భక్తులు వస్తారని అంచనా**



**పూసపాటిరేగ, మే 26, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దవలస సమీపంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక షిరిడి సాయి దివ్య క్షేత్రంలో గురుపౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా జూలై 14 నుంచి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సాయి గురు బొడ్డు విజయరామయ్య తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు గురు పౌర్ణమి పర్వదినం అయిన జూలై 21 వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. 14న కాకడ హారతి ఉదయం5.15 గంటల నుంచి రాత్రి 10:30 వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అదే విధంగా ప్రతిరోజు లోక శాంతి కళ్యాణార్థం ప్రత్యేక హెూమాలను నిర్వహిస్తారు. ఈ హెూమాల యజ్ఞ కార్యక్రమాన్ని జూలై 20 తో ముగియగా, ఆ మరచటి రోజైనా 21 న గురు పౌర్ణమి ఉత్సవాలను పురస్కరించుకొని ఆనంద సాయి నిలయ ప్రాంగణంలో శిరిడి సాయి వ్రతాలతో పాటు సాయినాథుని నిజరూప దర్శనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం 141 అడుగుల ఎత్తైన సాయి స్థూపం లో 5 కోట్ల సాయి నామాల పుస్తకాలను భక్తులకు నిక్షిప్తం చేసే మహా క్రతువును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి 25 వేల వరకు భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి వస్తారని సాయి ట్రస్టీలు అంచనా వేస్తున్నారు.

# యదేచ్ఛగా కంకర తవ్వేస్తున్నారు

**- అక్రమంగా రోజుకు వేలాది ట్రాక్టర్లు తరలిపోతున్నాయి**

**- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్ అధికారులు**



నరసన్నపేట మే 26 (మేజర్ న్యూస్): నరసన్నపేట, పోలాకి మండలాల పరిధిలోఉన్న మేరక, కొండ ప్రాంతాలలోని కంకర నిల్వలను యదేచ్ఛగా ప్రోక్లైన సహాయంతో తవ్వి ట్రాక్టర్లతో రోజుకు వేలాది ట్రాక్టర్లలోడ్లు రాత్రనకా, పగలనకా నరసన్నపేట పరిసర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వీటిని అడ్డుకోవలసిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు గుత్తేదారులకు అనుకూలంగా వ్యవహరించడంతో ప్రకృతి సంపద ఆవిరై వ్యాపారులకు కాసులు పంట పండిస్తుంది. మెరక ప్రాంత ప్రభుత్వ భూములలో ఉన్న కంకర నిల్వలను ఎటువంటి సీనరేజ్ చెల్లించకుండా ఒక్కొక్క లోడు వెయ్యి రూపాయల వరకు అమ్ముకుంటూ అధిక లాభాలను మూటగట్టుకుంటున్నవారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బ్రహ్మోత్సవ పూజలలో మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి



**నరసన్నపేట, మే 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము పెద్దపేట లో నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకలకు సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గౌరవ సన్మానం నిర్వహించి తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి కృష్ణమాచార్యులు, మావుదూరి జగదీశ్వర శర్మ ఇతర అర్చక బృందం ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, సుగుణమ్మ దంపతులు తో పాటు నరసన్నపేట పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రెడాయ్ అంటే ప్రజల్లో ఓ నమ్మకం

**క్రెడాయ్ జాతీయ మాజీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి**




**విజయనగరం బ్యూరో, మే 26, మేజర్‌న్యూస్:** గృహ నిర్మాణ రంగంలో క్రెడాయ్ సంస్థకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని,నిర్మాణ రంగంలో క్రెడాయ్ సంస్థకు ప్రజల్లో ఒక మంచి అభిప్రాయం ఉందని ఆ సంస్థ జాతీయ మాజీ అధ్యక్షుడు సి.శేఖర్ రెడ్డి అన్నారు. క్రెడాయ్ 5వ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం మరియు ఆ సంస్థ విజయనగరం కమిటీ చాప్టర్ నూతన భవన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో నాణ్యతకు మారుపేరుగా క్రెడాయ్ నిలుస్తుందని తెలిపారు. ఈ సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకు అందుబాటులో మంచి నిర్మాణాలను చేపట్టడంలో ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు.క్రెడాయ్ నూతన భవనాన్ని కమిటీ కార్యక్రమాలకే కాకుండా నిర్మాణ రంగంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలకు వినియోగించాలని జిల్లా కమిటీ సభ్యులకు ఆయన సూచించారు.ఆ సంస్థ జాయింట్ సెక్రెటరీ బి.రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రెడాయ్ సంస్థ రాష్ట్ర,దేశ ఆర్థిక రంగంలో కీలక పాత్ర పోషించడంతోపాటు ఎలక్ట్రికల్, ప్లంబింగ్, పెయింటింగ్ తదితర 250 రకాల పరిశ్రమలు నిర్మాణ రంగంపై ఆధారపడి పనిచేస్తున్నాయని అన్నారు. క్రెడాయ్ సంస్థ నిర్మాణ రంగంలో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ప్రజలకు నాణ్యమైన భవనాలను నిర్మించడంలో ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ రాష్ట్ర కమిటీ చైర్మన్ ఎ. శివారెడ్డి, ప్రెసిడెంట్ వైవి రమణారావు, సెక్రటరీ బి. శ్రీనివాస రావు, అడ్వైజర్ కేఎస్ చంద్రన్, వైస్ ప్రెసిడెంట్ కే.సుభాష్ చంద్రబోస్, విజయనగరం జిల్లా కమిటీ చైర్మన్ వి.పార్థసారథి, ప్రెసిడెంట్ సిహెచ్ సూర్యనారాయణ రాజు, సెక్రటరీ కే.రాజశేఖర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 28న కోలగట్ల పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**విజయనగరం కలెక్టరేట్, మే 26, మేజర్‌న్యూస్:** ఈనెల 28వ తేదీన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైసిపి నగర అధ్యక్షుడు ఆసపు వేణు వెల్లడించారు. ఈ మేరకు ఈరోజు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28వ తేదీన కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం వలే పలు సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం స్థానిక సుజాత ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో రక్త నిల్వల స్థాయి ఘనంగా తగ్గిందని స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య శాఖ అధికారులు తెలియపరిచిన పిమ్మట వైసిపి యువజన విద్యార్థి విభాగాల ప్రతినిధులు అధిక సంఖ్యలో రక్తాన్ని దానం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. ప్రతి సంవత్సరం కోలగట్ల జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయితే ఈసారి రక్తదాతలు ఎక్కువమంది ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అలాగే 28వ తేదీ మంగళవారం ఉదయం నుండి అనేక ప్రాంతాలలో ఆధ్యాత్మిక సేవ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

అలాగే ఆరోజు ఉదయం కోలగట్ల స్వగృహం నందు భారీ కేకును కట్ చేసి ఆయన జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం జిల్లా సర్వజన ఆసుపత్రి, గోషాసుపత్రి ,ప్రేమ సమాజం, రింగ్ రోడ్, పూల్ బాగ్ ప్రాంతాలలో ఉన్న వృద్ధుల ఆశ్రమాలలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాలు, రొట్టెలు పళ్ళు పంపిణీ చేపట్టనున్నామని తెలిపారు. కార్పొరేటర్ అల్లు చాణక్య మాట్లాడుతూ అభిమాన పాత్రుడు, అందరికీ ఆత్మబంధువు వంటి కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదిన సందర్భంగా ప్రతి ఏడది ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి కూడా నిర్వహించనున్న అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. నగరంలో ఉన్న ఆరు ఫుడ్ బ్యాంకులలో పేదలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్చార్జిలు కుమ్మరి గంటి శ్రీనివాసరావు, మారం బాల బ్రహ్మారెడ్డి, రెడ్డి గురుమూర్తి, బోడ సింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మూఢనమ్మకాల నుండి విముక్తి చేయండి!




**విజయనగరం కలెక్టరేట్, మే 26, మేజర్‌న్యూస్:** భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకులు డా. జయగోపాల్ ఆశయాల సాధనకు నాస్తికులందరూ కలెక్టరేట్ ఆవరణము లో ఆదివారం వర్రి కోటీశ్వరరావు అధ్యకతన సమావేశం జరిగింది. భారత నాస్తిక సమాజం ఉమ్మడి విజయనగరం జిల్లా శాఖ నిర్మాణాన్ని పటిస్టం చేయాలని సమావేశంలో పాల్గొన్న బంకురు జోగినాయుడు సూచించారు. ఆర్థిక వనరులను కూడా సమకూర్చుకోవాలని సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు. జీవ, భౌతిక, రసాయన, పర్యావ రణ, వైద్య, సాంకేతిక తదితర రంగాలలో ప్ర పంచ ములో అత్యం త మేధా వులైన శాస్త్రవేత్తల పరిశోధనల ఆవిస్కరణల ఫలితాలను అనుభవిస్తూ యావత్తు మానవ సమాజం సుఖవంతమైన జీవితా న్ని గడుపు చున్నది. కానీ మేధావులు సహిత ము మూఢ విశ్వాసా లు, మత నమ్మకాలను పెంచి పోషించే క్రమములోనే జీవనం సాగిస్తున్నారు. దీనికి ఉదాహారణ గానే ఎక్కడ బడితే అక్కడ గుడులు, చర్చిలు, మసీదులు వెలుస్తున్నాయి.. విద్య ద్వారా అనేక విషయాలను ఆకలింపజే సుకున్న సామర్థ్యం కలిగిన మేధావులు వాస్తవాలను గమనించగలరు. వారు సామాన్య ప్రజలను మూఢనమ్మకాల ఊబిలో బ్రతకకుండా, వారిని వివిధ శాస్త్రీయ ఆవిస్కరణల వెలుగులలోకి తీసుకురావల సిన గురుతర బాధ్యత వుందని, మేధావులు ఆ ఆశయ సాధనకు సహకరించాలని సమావేశం పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మీసాల సీతారామం, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా శాఖ అధ్యకునిగా వర్రి కోటీశ్వర రావును, ప్రధాన కార్యదర్శిగా బంకురు జోగినాయుడును ఏక గ్రీవంగా సమావేశం ఎన్ను కున్నారు.

## స్వచ్ఛంద రక్తదానం శిబిరమునకు విశేష స్పందన



**విజయనగరం కలెక్టరేట్, మే 26, మేజర్‌న్యూస్:** విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కోట జంక్షన్ వద్ద గల విజయ బ్లడ్ బ్యాంక్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం కు అపూర్వ స్పందన లభించింది. జిల్లాలో ఉన్న తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ డయాలసిస్, గర్భిణీ స్త్రీలు, రక్తహీనత, క్యాన్సర్, ఎయిడ్స్ పేషెంట్లకు రక్త కొరత కారణంగా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్ తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హలో కిచెన్ ఎండి.కోలగట్ల ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని తెలియజేశారు,రక్తదానం మహాదానమని, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేస్తున్నదన్నారు, రక్తదానం ప్రాణదానంతో సమానం తెలియజేశారు. ఈ శిబిరాన్ని 86 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తమాష్, సభ్యులు అశోక్, సాయి కుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, విజయ్, రఘు, వినయ్, వికాస్, రఘు, రాజు, విజయ దుర్గ ఫౌండర్ కేశవపట్నం చంద్రిక,విహెచ్ఓ ఫౌండర్ రాము, అరవింద్, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక పురాణ కథకుడుకు సన్మానం

**సన్మాన సభలో ప్రముఖ విద్యావేత్త సామాజిక సేవా త్పరుడు గంట**



**తెర్లాం, మే 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పనుకువలస గ్రామ శతాధిక పురాణ కథకుడు వాక సత్య నారాయణ కు ఆదివారం లోచర్ల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త సామాజిక సేవా తత్పరుడు గంట అప్పల నాయుడు మామిడి తోటలో అతనికి ఘన సన్మానం జరిగింది. వందెళ్లకు పై బడి పూర్ణ ఆయుష్ తో నడ యాడుతున్న అతనిని సన్మానించడం అరుదైన ఘటనలో ఇదొకటని చెప్పవచ్చు. వా క సత్య నారాయణ కు చదువు స్వల్పం. అయితే విజ్ఞానం అపారం. ఎలాంటి పురాణ ఇతిహాస భాగవత పురాణము లో అందే వేసిన దిట్ట.. అలాంటి మహెూన్నత మైన వ్యక్తికి ఈనాడు గంట అప్పల నాయుడు అతని అపారమైన అనుభవానికి గుర్తింపుగా సన్మా నం చేయడం పట్ల పలువురు మేధావులు విద్యావేత్తలు రాజకీయ నాయకులు సన్మాన గ్రహీత సన్మాన కర్త ల వారి ఔనత్యం పైన పలు వురు కళాకారులు వారి సేవలపైన కొనియాడారు. అనంతరం సన్మాన కర్త గంట అప్పల నాయుడు మాట్లాడుతూ ఎంతో మంది కళాకారులను విద్యా వేత్త లకు ఎన్నో రకాలుగా సన్మాన సత్కారాలు చేసినప్పటికీ నాకు సంతృప్తి కలగ లేదు. ఈ రోజు ఒక మహాత్మునికి చేయడం పట్ల నాకు ఎనలేని తృప్తి కలిగిందన్నారు. కుటిల రాజకీయాలకు దూరంగా ఉంటూ సమాజం పట్ల బాధ్యత కలిగిన వాడిగా ప్రజా సేవకే అంకితం అవ్వాలన్నదే తన ఆశయ మన్నారు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక తపన కలిగి సాధించాలన్న పట్టుదల ఉండి తలిదండ్రుల పట్ల గౌరవ భావం కలిగి సన్మార్గంలో నడవాలన్నదే నా ఆకాంక్ష అన్నారు. చివరగా పలువురు కోరిక మేరకు సినీ లలిత గీతాలు వినిపించి హాస్య జల్లులు కురిపించి ప్రేక్షకులను అలరించారు. చివరగా సన్మాన గ్రహీత వాక సత్య నారాయణ పద్య రూపంలో ధన్య వాదాలు తెలిపారు. తొలుత ఆగూరు గీతాశ్రం వాసి కడారు సింహా చలం సుమధుర వ్యాఖ్యానంతో సన్మాన కార్యక్రమం జరిగింది. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజక వర్గ నాయకులు ముగడ వెంకట రమణ ఎన్. బూర్జ వలస గీతా మందిర వ్యవస్థాపకులు స్వామీజీ అలాగే సద్గురు సాయి స్వామీజీ ప్రముఖ రాజకీయ నాయకులు రంగస్థల కళాకారులు పి. అక్కల నాయుడు చప్పా అప్పారావు. వై. అప్పారావు లతో పాటు పలు గ్రామాల కళాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఎండలు తీవ్రంగా ఉండడంతో**

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**డాక్టర్ దిలీప్ కుమార్**

**రామభద్రపురం, మే 26, మేజర్‌న్యూస్:** ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు వడదెబ్బకుగురీ కావద్దని జాగ్రత్త పాటించాలని రామభద్రపురం వై ద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దిలీప్ కుమార్ ప్రజలకు సూచించారు ప్రతిరోజు మంచినీళ్లు మజ్జిగ కొబ్బరి నీళ్లు ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకోవాలని కాటన్ దుస్తులు పల్చటివి ధరించాలని ఆయన సూచించారు రోజు 15గ్లాసులు నీరు తాగాలని రెండు పూటలు స్నానం చేయాలని బయటి పనులకు వెళ్ళేటప్పుడు ఉదయం 10 లోపు ఇంటి వద్ద చేరుకోవాలని తలకు టోపీ దరిసాలిహించాలని ఆయన సూచించారు 11 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట ప్రజలు తిరగకూడదని ఆరుబయటైనా వస్తువులుఏవి తినకూడదని ఎండలు ఎక్కువఊ దంముమాటను శికిను తీసుకోకూడదని ఆయన సూచించారు వేసలో నలుపు వస్తువులు ధరించకూడదని ఆయన ప్రజలకు సూచించారు ఈ సమావేశంలో హెల్త్ సూపర్ రెంట్ నడిమింటి వాసుదేవరావు పాల్గొన్నారు.

**నేటి నుండి దార గంగమ్మ**

# గ్రామ దేవత పండగ

**- సోమవారం తోలేల్లు, మంగళవారం అణుపు**

**- ఆలయం వద్ద భక్తులకు ఏర్పాట్లు**

**- పటిష్ట భద్రత నడుమ అమ్మవారి పండగ**



**శృంగవరపుకోట, మే 26, మేజర్‌న్యూస్:** దేవాదాయ ధర్మాదాయ శాఖ పుణ్యగిరి దేవస్థానం పరిధిలో గల శృంగవరపుకోట గ్రామదేవత శ్రీ దార గంగమ్మ వారి పండగ రెండేళ్లకు ఒకసారి గ్రామ పెద్దలు ప్రజలు వైభవంగా జరుపుకుంటారు అందులో భాగంగా ఈనెల 20వ తారీఖున చాటింపు కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసినదే కాగా సోమవారం తొలి కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవంగా అణుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ అనువంశిక పూజారి మోపాడ గౌరీ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె నాగేంద్ర మాట్లాడుతూ. పండగ సందర్భంగా అమ్మవారి విగ్రహంతో పాటు ఆలయానికి రంగులు వేయించామని. భక్తుల దర్శనానికి బార్కెట్లను ఏర్పాటు చేశామని. దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ మంచినీరుతో పాటు ఉచిత ప్రసాద పంపిణీ చేస్తున్నామని అన్నారు. పండగ ఏర్పాట్లపై సిఐ మురళి మాట్లాడుతూ పండగ రెండు రోజులు రోజుకి 150 మంది చొప్పున పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని. పండగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటికే 200 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని. అనుపు రోజు పట్టణములోకి వచ్చే వాహనాలకు అలంకార్ థియేటర్ వద్ద పార్కింగ్ ఏర్పాటు చేశామని. పండుగ రెండు రోజులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐదు మంది వీడియో గ్రాఫర్లు అనునిత్యం పండగను చిత్రీకరిస్తారని గ్రామ ప్రజలు బయటి నుండి వచ్చేవారు అందరూ సహకరించి పండగ జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆర్టీసీ డిఎం రమేష్ మాట్లాడుతూ ధర్మవరం జామి రోట్లో తిరిగే బస్సులకు మండలంలోని తిమిడి గ్రామం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కి చేరుకునే విధంగా ఏర్పాటు చేశామని భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అన్నారు.

# డైట్ కళాశాలలో ముగిసిన హ్యాపినెస్ ప్రోగ్రాం




**అనకాపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ స్థాపించిన "ఆర్ట్ ఆఫ్ లివింగ్" తో వారం రోజుల పాటు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. "హ్యాపినెస్ ప్రోగ్రాం ఫర్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ " అను ఈ కార్యక్రమం సోమవారం ప్రారంభించి శనివారం ఘనంగా ముగించారు. వారం రోజుల పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎటువంటి తారతమ్యం లేకుండా గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ నిర్దేశించిన పద్ధతిలో ప్రాణాయామం, సుదర్శన క్రియ చేసి, ఈ ప్రక్రియను అనుభూతి చెందారు. ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించడానికి కావాల్సిన విధి విధానాలను వివిధ ప్రణాళికల ద్వారా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ట్రైనర్లు రాఘవేంద్ర, శ్రీ హరీష్, పద్మ తదితరులు నేర్పించారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలియజేసారు. ప్రోగ్రామ్ ముగింపు వేడుక సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ ఎల్లపుడు బోధించే సూత్రాలను గుర్తుచేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ గురుదేవ్ శ్రీ రవి శంకర్ ఎల్లపుడు వసుదైక కుటుంబం అనే నినాదంతో యావత్తు ప్రజానికానికి స్ఫూర్తి ని నింపుతున్నారు అని వివరిస్తూ ఈ కార్యక్రమంతో డైట్ కళాశాల నూతన అధ్యాయానికి నాంది పలికిందని తెలియజేసారు.

ఈ కార్యక్రమం ద్వారా శ్వాస, ధ్యానం, యోగాలో శిక్షణ ఇచ్చి ఒత్తిడిని జయించి సంతోషంగా ఉంటూ తమ చుట్టూ ఉన్నవారిని కూడా సంతోషంగా ఉండేలా ప్రోత్సహించే విధంగా తీర్చిదిద్దారని ప్లేస్మెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్



తెలియజేశారు. అధ్యాపక సిబ్బంది తమ అనుభవాలను అనుభూతులను సభాముఖం గా పంచుకున్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ట్రైనర్లు రాఘవేంద్ర, హరీష్, పద్మ లకు కళాశాల చైర్మన్ జ్ఞాపిక బహూకరించి శాలువాతో సన్మానించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కే. దుర్గ శ్యాం ప్రసాద్, డీన్ అకాడెమిక్స్ డా. కే. పార్వతి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హేమంత్ కుమార్, మైత్రి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి వార్షిక జాతరోత్సవాలు

## -27న తోలేళ్ళు.. -28న జాతర



**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు చినవాల్తేరులో పాత సీబీఐ డౌన్ వద్ద వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారి వార్షిక జాతర మహోత్సవములు ఈ నెల 26నుండి వచ్చే నెల 5వ తేదీ వరకూ అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె. గాయత్రి తెలియజేసారు . శ్రీ అమ్మవారి తోలేళ్ళు ఈ నెల27న మరియు అమ్మవారి జాతర 28న అత్యంత వైభవముగా జరుపబడుతుందన్నారు శ్రీ కనకమహాలక్ష్మి (దుర్గ) అమ్మవారు చుట్టూ ప్రక్కల చినవాల్తేరు గ్రామప్రజలు ప్రజలకు ఆరాధ్య దేవత సదరు ఉత్సవములలో విశాఖపట్నం జిల్లా చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి శ్రీ అమ్మవారి దర్శనార్థం భక్తులు వచ్చి తీర్థ ప్రసాదములు స్వీకరిస్తారు. ఈ జాతర ఉత్సవములు సందర్భంగా అత్యంతవైభవముగా విద్యుత్ అలంకరణ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయుట, దర్శనార్థం వచ్చిన భక్తులకు ఉచిత పులిహోర ప్రసాదం, మజ్జిగ పంపిణీ చేయుట, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం వారు క్యూ లైన్లు ఏర్పాటు చేయుట మరియు దేవాలయ సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించినట్లు పేర్కొన్నారు. శ్రీ అమ్మవారి జాతరను ఈ సంవత్సరం ధ్రువ నేత్ర కల్చరల్ క్లబ్ వారు జరుపుచున్నారని చెప్పారు.తొలి పూజకు గాను రూ.250లు చెల్లించిన భక్తులకు శ్రీ అమ్మవారికి పంచామృతాభిషేకం జరిపించబడుతుంది. ఈ పూజకు ఇద్దరికి (2) మాత్రమే ప్రవేశం ఉంటుంది. ఈ పూజలో పాల్గొనే భక్తులు 27వ తేదీ సాయంత్రం లోగా రుసుము చెల్లించి రశీదు పొందవలెను. రూ.20టికెట్ తీసుకోనువారు శ్రీఘ్ర దర్శనం కల్పించబడును.భక్తులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేయబడింది. ఈ సంవత్సరం జాతర ఖర్చు నిమిత్తం రూ 4,50,000 రూపాయలు వ్యయపరుస్తున్నట్లు కార్యనిర్వహణాధికారిణి కె. గాయత్రి తెలిపారు.

# రేపటి నుంచి రైల్వే కొత్త బుకింగ్ ప్రారంభం



**బొబ్బిలి, మే 26, మేజర్‌న్యూస్:** బొబ్బిలిలో కొత్త బుకింగ్ ఆఫీస్ ప్రారంభం అవుతుంది. ఈ మేరకు బొబ్బిలి రైల్వే స్టేషన్లో కొత్త రైల్వే టికెట్ బుకింగ్ ఆఫీసు తాత్కాలికంగా ఏర్పాటు చేయబడినది. బొబ్బిలిలో మూడవ లైన్ మరమ్మత్తులు సందర్భంగా పాత బుకింగ్ ఆఫీస్ ని పడగొట్టి పడుతుందని తెలిపారు .కొత్త బుకింగ్ ఆఫీస్ రేపటి నుంచి ప్రారంభమవుతుందని. రైల్వే ప్రయాణికులు కొత్త బుకింగ్ ఆఫీస్ వద్దనే పాసింజర్ టికెట్స్, రిజర్వేషన్ టికెట్స్ ఇస్తారని రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నూతన కార్యవర్గం ఎన్నిక

**భీమునిపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం భీమునిపట్నం, కార్యవర్గ ఎన్నికలు 2024 టు 2026 సంవత్సరమునకు గాను, ఆదివారం మాధ వెంకట పార్వతీశం ఎన్నికల అధికారిగా, స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య దేవస్థాన సంఘమునకు, ఆర్యవైశ్య యువజన సంఘమునకు, వాసవి ప్రార్థన మందిర సంఘమునకు ఎన్నికలు జరిగినవి. ఆర్యవైశ్య దేవస్థాన సంఘమునకు పూసర్ల శ్రీనివాసరావు మరియు ముమ్మిడి శెట్టి సత్యానందరావు పోటీ పడగా పూసర్ల శ్రీనివాసరావు అధ్యక్షులుగా గెలుపొందినారు. కార్యదర్శి గా బొండా వెంకట నాగ బాలాజీ, కోశాధికారిగా మాదా వెంకట జగన్నాథ గుప్తా ఏకగ్రీవముగా ఎన్నికైనారు. వాసవి ప్రార్థన మందిర సంఘమునకు అధ్యక్షునిగా కట్టమూరి రమణారావు, కార్యదర్శిగా కంచర్ల కామేష్, కోశాధికారిగా బొండా కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది ముమ్మిడిశెట్టి సునీల్, కార్యదర్శి ఉసిరికల విశ్వేశ్వరరావు, కోశాధికారిగా ఉసిరికల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానమును అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ పలు ఆధ్యాత్మిక మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆర్యవైశ్యుల ప్రగతికి పాల్పడుతారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి వెంకటేష్, ఉసిరికల బంగార్రాజు (తాతాజీ), గుగ్గిళ్ళ సాయి, కట్టమూరి వెంకన్న బాబు (వినయ్) మాజీ సంఘ అధ్యక్షులు బొండా నరసింహమూర్తి, గుగ్గిళ్ళ సతీష్ పలువురు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

# చోడవరం ద్వారకనగర్‌లో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

## - రికార్డులు లేని 79 వాహనాలు సీజ్
## - సి ఐ బి. శ్రీనివాసరావు

**చోడవరం, మే 26, మేజర్‌న్యూస్:** చోడవరం పట్టణం శివారు ద్వారకానగర్ లో ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ను చోడవరం పోలీసులు నిర్వహించారు. సి.ఐ. బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేస్తూ ఎటువంటి రికార్డులు లేని 79 వాహనాలను సీజ్ చేశారు. వీటిలో ఒక జీపు, నాలుగు ఆటోలు, 74 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి.

ఎన్నికల లెక్కింపు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. సీజ్ చేసిన వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు చూపిస్తే వాటిని విడిచిపెడతామని సి.ఐ తెలిపారు. ఎస్ ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి పతంజలి కృషి



**అనకాపల్లి, మే 26, మేజర్‌న్యూస్:** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడటానికి పతంజలి హరిద్వార్ భారతీయ శిక్షా బోర్డు ద్వారా కృషి చేస్తున్నామని ఉమ్మడి రాష్ట్ర పర్యవేక్షకులు స్వామి రితిదేవుజి మహారాజ్ అన్నారు. జార్జ్ క్లబ్ పతాంజలి యోగాసమితి ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ నేర్చుకున్న వారి మైండ్ చాలా చురుకుగా పనిచేస్తుందన్నారు. శిక్షణ పొందిన యోగా టీచర్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు అని తెలియజేసారు. యోగా నేర్చుకునే వాళ్ళు చాలామంది ఉన్నారని, నేర్పించడానికి యోగా శిక్షణ పొందిన టీచర్లు లేరు కాబట్టి యోగా శిక్షణ పొందితే జాబ్స్ ఉన్నాయన్నారు. అతి తక్కువ ఖర్చుతో పతంజలి హరిద్వార్ ఆయుర్వేదిక్ మందులు తయారు చేసి ఎంతో మందిని రోగ విముక్తలను చేస్తుందని, కరోనా తర్వాత అసిస్టెంట్ యోగా టీచర్ ట్రైనింగ్ అయిన జిల్లాలో అనకాపల్లి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. లక్ష్యం పెద్దగా ఉండాలి కష్టపడి పని చేయాలి లక్ష్యసిద్ధి కి సిద్ధపడి సాధించే వరకు పని చేయాలి అన్నారు. ఆహారం తీసుకున్నతకాలం ఆసనాలు వేయాలని, ప్రాణం ఉన్నంతకాలం ప్రాణాయామం చేయాలని అన్నారు.

ముందుగా మాజీ మంత్రివర్యులు కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన యోగ సాధకులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. రవి రాష్ట్ర కమిటీ పాటర్న్ జొన్నలగడ్డ శ్రీనివాస్, బీస్టి రాష్ట్ర అధ్యక్షులు టీఎస్వీ ప్రసాదరావు, పీ వై ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.సాయి నాగేశ్వరావు, కిసాన్ సేవా సమితి ఉపాధ్యక్షులు కృష్ణ, మహిళా పతంజలి రాష్ట్ర కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాజిగ్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి బి ఎస్ ఎం కె జోగి నాయడు, బుద్ధ కాశీ విశ్వనాథ్, వి చంద్రశేఖర్, జి మంగయ్య, కె వి వి సత్యనారాయణ, కాంద్రేగుల చిన్న, కోలాపర్తి కన్నబాబు, పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆళ్ల సూర్య రామకృష్ణ, కొణతాల పెద్ద, ఆడారీ చిన వీరనాయుడు, కర్రి గంగాధర్, వంశీధర్, రోహిణి(మహిళాయోగా), అన్ని ప్రాంతాల యోగ సాధకులతో పాల్గొన్నారు.



# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 18 వాహనాలను సీజ్ చేసిన పరవాడ పోలీసులు



**పరవాడ, మే 26, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు కార్బన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్లో సరైన ధ్రువపత్రాలు లేని 18 వాహనాలను ఫీడ్ చేసినట్లు పరవాడ ఇన్స్పెక్టర్ ఎస్.బాలసూర్యారావు ఆదివారం తెలిపారు. ఎస్సై సురేష్ మరియు పరవాడ సబ్ డివిజన్ సిబ్బందితో పరవాడ మండలం, మంత్రిపాలెం గ్రామం, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీ లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 18 వాహనాలను సీజ్ చేశారు .ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన రికార్డులు తనిఖీలు నిర్వహిస్తున్నామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమా నస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారు లు హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లలో పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 72వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు



**భీమునిపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 72వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో 95 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి. జగన్నాథ రావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్. మూర్తి, కె.చంద్ర శేఖర్, కే.వి. భానోజీరావు, కె. శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు వి. లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు, వి.రాంబాబు, ఎం శంకర్, గంధ రాము, ఎన్. కిషోర్, కె. సాయిరాం రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఎత్తివేయాలి

## ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యాక్షులు జోగినాయుడు




**బొబ్బిలి, మే 26, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు విద్యాబోధనకు ప్రధాన అడ్డంకిగా ఉన్న బోధనేతర పనులను ఎత్తివేయాలని ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఎన్ జిఓ హెూమ్ లో నిర్వహించిన ఫెడరేషన్ సమసవేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర పనులనుండి మినహాయిస్తేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నారు. విద్యార్థుల విద్యాబోధనకు , ఇంటిపని పరిశీలన, కృత్యాధారభోదనకు మూల్యాంకనం నకు సమయం సరిపోకపోవటం వల్ల బోధన కుంటుపడుతున్నదని అన్నారు. విద్యార్థులకు భోదించేందుకు ఉపాధ్యాయులకు సమయం ఉండేలా చూడాలని కోరారు.ఈ మధ్యనవిద్యాశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ప్రభుత్వ ,ప్రవేటు విద్యార్థుల మధ్య విద్యాస్థాయి ప్రగతిని చెప్తూ ప్రవేటు విద్యార్థులు స్థాయి మెరుగుగా వున్నదని చెప్పారన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రవేటు ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఉండవని అదే ప్రభుత్వ ఉపాధ్యాయులు యాప్పుల తోను,మధ్యాన్న భోజనం టాయిలెట్ ఫోటోలతోను,నాడు నేడు పనుల తోను సతమతమవుతూ ఉంటారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం బోధనేతర పనుల నుండి విముక్తి కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు జె సి రాజు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు పాఠశాల పాయింట్స్ కేంద్రాలకు అందించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, భర్తీ చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నారు. మినిమమ్ టైం స్కేల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు క్రమబద్ధీకరించాలని డిమాండు చేశారు సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి పద్మావతి, నాయకులు ప్రవీణ్, బి. దర్శనం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డులో కంటి కేన్సర్ అవగాహనా ర్యాలీ




**విశాఖపట్నం, మే 26, మేజర్‌న్యూస్:** ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి వైటాథాన్ 3వ ఎడిషన్ పరుగు కార్యక్రమంను రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ జయించిన మాస్టర్ వనుము చంద్రశేఖర్, అర్జున్ అవార్డు గ్రహీత సీరా జయరామ్ స్థానిక ఆర్కే బీచ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ వైటోథాన్ కంటే క్యాన్సర్ అవగాహన కార్యక్రమం తొలుత హైదరాబాద్ నగరంలో ప్రారంభించారు. తర్వాత ఇది విజయవాడ, విశాఖపట్నం, భువనేశ్వర్ నగరాలలో కూడా నిర్వహిస్తున్నారు. ఇది మూడవ ఎడిషన్ స్థానిక బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి దగ్గర నుండి ఆదివారం ప్రారంభించారు. దీనిని 3 కి.మీ. 5 కి.మీ, 10 కి.మీ క్యాటగిరులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజానీకం, వైజాగ్ రన్నర్స్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సభ్యులతో సహా 350 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్ విశాఖపట్నం క్యాంపస్ హెడ్ డాక్టర్ వీరేందర్ సచ్ దేవా మాట్లాడుతూ తల్లిదండ్రులు, సంరక్షకులు, సమాజం పిల్లలలో కంటి క్యాన్సర్ సాధారణ లక్షణాల గురించి తెలుసుకోవడం, సకాలంలో వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. రెటినోబ్లాసో మాను ముందస్తుగా గుర్తించి చికిత్స అందిస్తే నయం చేయవచ్చునని, ప్రతి ఒక్కరు ఈ లక్షణాల గురించి కుటుంబం, స్నేహితులతో మాట్లాడి అవగాహన కల్పించాలని సూచించారు.